



APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక



e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com



Postal Reg.No. MPM/L22/VNEWS/19-21






సంపుటి : 6 సంచిక : 304 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 12-05-2020 మంగళవారం పేజీలు :4 వెల : రూ.3/-


## గ్యాస్ లీకేజీ బాధితులకు పరిహారం అందజేత

**(విన్యూస్, విశాఖపట్నం) :** విశాఖపట్నం సమీపంలోని ఆర్.ఆర్ వెంకటాపురంలో ఎల్జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీకేజీ దుర్ఘటనలో బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్ని సోమవారం పంపిణీ చేశారు. విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబ సభ్యులను మంత్రులు అవంతి శ్రీనివాస్, కన్నబాబు, బొత్స సత్యనారాయణ పరామర్శించారు. మృతి చెందిన వారిలో పలువురి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.కోటి చెక్కులు అందజేశారు. క్షతగాత్రులకు రేపటి నుంచి పరిహారం అందించనున్నట్లు మంత్రులు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కన్నబాబు మాట్లాడుతూ... 'గ్యాస్ లీకేజీ ప్రభావిత గ్రామాల్లో పరిస్థితి ప్రస్తుతం అదుపులోకి వచ్చింది. ఆయా గ్రామాల్లో శానిటైజేషన్ పనులు చేపట్టాం. ఈరోజు సాయంత్రం 4గంటల తర్వాత ప్రజలను గ్రామాల్లోకి అనుమతిస్తాం. ముఖ్యమంత్రి



జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులంతా ఒక్కొక్కరు ఒక్కో గ్రామంలో ఈరోజు రాత్రి బస చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. ప్రజలంతా ధైర్యంగా ఉండాలి. విశాఖ ఘటనతో రాష్ట్రంలో పారిశ్రామిక భద్రతకు సంబంధించిన ఒక కొత్త విధానాన్ని తీసుకురావాలని సీఎం జగన్ భావిస్తున్నారు' అని ఆయన తెలిపారు. 'విశాఖలో ప్రమాదానికి కారణమైన ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమకు గత ప్రభుత్వమే అనుమతి ఇచ్చింది. సదరు కంపెనీకి వైకాపా ప్రభుత్వం కొత్తగా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు తాము సరిదిద్దుతున్నాం. ఎల్జీ పాలిమర్స్‌తో పాటు ప్రమాదకరమైన కంపెనీలపై విచారణ చేస్తున్నాం. విచారణ కమిటీల నివేదిక ఆధారంగా సంబంధిత కంపెనీపై చర్యలు తీసుకుంటాం' అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

## సీఎం జగన్‌కు కన్నా లేఖ



**(విన్యూస్, గుంటూరు) :** విశాఖ ఘటనలో ఎల్‌జీ పాలిమర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి లేఖ రాశారు. ప్రమాదానికి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని లేఖలో పేర్కొన్నారు. విషవాయువు లీకై 12 మంది మృతి చెందారని, అందులో చిన్నారులు కూడా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన గతంలో భోపాల్‌లో జరిగిన గ్యాస్ లీక్ విషాదాన్ని గుర్తుకు తెచ్చిందని లేఖలో పేర్కొన్నారు. ఘటన అనంతరం పోలీసులు, స్థానిక యువత తక్షణమే స్పందిచడంతో మరణాలు తగ్గాయని కన్నా అభిప్రాపడ్డారు. విష వాయువు పీల్చిన వారు జీవితాంతం అరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ లీకేజ్ ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించకపోతే భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదకర సంఘటనలు పునరావృతం అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల శ్లాబుల్లో మార్పుపైనా ముఖ్యమంత్రికి కన్నా మరో లేఖ రాశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఆదాయం లేకుండా బిల్లులు చెల్లించటం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అధిక బిల్లులు వేసి చెల్లించాలనడం అమానవీయమన్నారు. వెంటనే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కన్నా డిమాండ్ చేశారు.

## ఏపీలో 2వేలు దాటేసిన పాజిటివ్ కేసులు

**(విన్యూస్, అమరావతి) :** ఏపీలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. రాష్ట్రంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 2వేలు దాటేసింది. గడిచిన 24 గంటల్లో మొత్తం 7,409 శాంపిల్స్‌ను పరీక్షించగా 38 పాజిటివ్ కేసులు నమోదైనట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ తాజా బులిటెన్‌లో వెల్లడించింది. దీంతో రాష్ట్రంలో నమోదైన కేసుల సంఖ్య 2018కి చేరింది. అలాగే, రాష్ట్రంలో మరో 73మంది కోలుకొని డిశ్చార్జి అయినట్టు ఆరోగ్యశాఖ తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ మహమ్మారి సోకి ఇప్పటివరకు

| District | Last 24 hours | Total | Active | Discharged | Deceased |
|---|---|---|---|---|---|
| Ananthapur | 8 | 115 | 66 | 45 | 4 |
| Chittoor** | 9 | 121 | 47 | 74 | 0 |
| East Godavari | 0 | 46 | 15 | 31 | 0 |
| Guntur | 5 | 387 | 181 | 198 | 8 |
| Kadapa | 0 | 97 | 52 | 45 | 0 |
| Krishna | 3 | 342 | 187 | 142 | 13 |
| Kurnool | 9 | 575 | 292 | 267 | 16 |
| Nellore | 1 | 102 | 23 | 76 | 3 |
| Prakasam | 0 | 63 | 3 | 60 | 0 |
| Srikakulam | 0 | 5 | 3 | 2 | 0 |
| Visakhapatnam | 3 | 66 | 40 | 25 | 1 |
| Vizianagaram | 0 | 4 | 4 | 0 | 0 |
| West Godavari | 0 | 68 | 35 | 33 | 0 |
| Others* | 0 | 27 | 27 | 0 | 0 |
| Total | 38 | 2018 | 975 | 998 | 45 |

998 మంది కోలుకొని డిశ్చార్జి కాగా.. 45 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఏపీలో 975 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

**కొత్తగా నమోదైన కేసులివే..**

కొత్తగా నమోదైన కేసుల్లో చిత్తూరు, కర్నూలులో అత్యధికంగా చెరో తొమ్మిది చొప్పున కొత్త కేసులు నమోదయ్యాయి. చిత్తూరులో నమోదైన తొమ్మిది కేసుల్లో ఎనిమిది తమిళనాడులోని కోయంబేడు నుంచి వచ్చినవే కావడం గమనార్హం. అలాగే, అనంతపురంలో ఎనిమిది, గుంటూరు 5, కృష్ణా 3, విశాఖ 3, నెల్లూరులో 1 చొప్పున కేసులు నమోదైనట్టు బులిటెన్‌లో పేర్కొంది. జిల్లాల వారీగా ఇప్పటివరకు నమోదైన కేసుల్ని పరిశీలిస్తే..

## కేంద్రమే ఆర్థికంగా సహకరించాలి: మోదీతో జగన్

**(విన్యూస్, అమరావతి) :** కరోనాతో విధించిన లాక్‌డౌన్‌తో ప్రజలు పెద్ద ఎత్తున ఉపాధి కోల్పోయారని, లాక్‌డౌన్ మినహాయింపులపై కేంద్రం పునరాలోచించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాని మోదీని కోరారు. లాక్‌డౌన్ కారణంగా రాష్ట్రంలో ఆర్థిక లావాదేవీలు మందగించాయన్నారు. రాష్ట్రాల సీఎంలతో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జగన్ పలు సూచనలు/ప్రతిపాదనలు చేశారు.




"ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో లేకుండా రుణం మంజూరుచేస్తే వెసులుబాటు కలుగుతుంది. వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు రూ.16వేల కోట్లు ఖర్చు అవుతుంది. వలస కూలీలకు ఇబ్బంది లేకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలి. రాష్ట్రాల మధ్య సరకు, ప్రజా రవాణా నిరంతరం జరిగేలా చూడాలి. రాబోయే రోజుల్లో కరోనాతో కలిసి జీవించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. కరోనా సోకిన వ్యక్తులు స్వచ్ఛందంగా పరీక్షలకు ముందుకొచ్చే వాతావరణం కల్పించాలి. బాధితులు సాంఘికంగా కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు" అని అన్నారు.

**లాక్‌డౌన్ నడలింపులపై పునరాలోచించాలి**

"కేంద్రం ఆర్థికంగా రాష్ట్రానికి సహకరించాలి. వడ్డీలేని రుణంతో పాటు దీర్ఘకాలిక చెల్లింపునకు అనుమతించాలి. కంటైన్‌మెంట్ క్లస్టర్లకు కొన్ని వెసులుబాట్లు కల్పించాలి. లాక్‌డౌన్ సడలింపులుబీ కంటైన్మెంట్ వ్యూహాలపై పూర్తిగా పునరాలోచించాల్సిన అవసరం ఉంది. కంటైన్‌మెంట్ కారణంగా ఆర్థికలావాదేవీలకు ఇబ్బంది నెలకొంది. దీనిలో మార్పులు చేయాలి. ఆరోగ్య సేతు యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకొనేలా చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో క్లినిక్‌లను బలోపేతం చేసుకోవాలి" అని సూచించారు.

**ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై దృష్టిసారించాలి**

"స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వాలి. లాక్‌డౌన్‌తో రాష్ట్రంలో ఆర్థికరంగం తీవ్రంగా ప్రభావితమైంది. పుంజుకోవాలంటే ముడిసరకుల రవాణా, ప్రజా రవాణా కొనసాగించాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాలకు రవాణా విషయంలో ఇబ్బంది నెలకొంటోంది. రవాణా సేవల్ని పునరుద్ధరించేందుకు వివిధ రాష్ట్రాలు సహకరించేలా చూడాలి. ప్రజా రవాణాలో భౌతికదూరం పాటించేలా ఏర్పాట్లు చేస్తాం. మాస్కులు, శానిటైజర్లు అందుబాటులో ఉంచుతాం. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థ బాగుంటేనే ప్రజలంతా బాగుంటారు. ఆ దిశగా దృష్టిసారించాలి" అని సూచించారు.

## వారితో కరోనా సోకేందుకు ఆధారాల్లేవ్: కేంద్రం

**(ఢిల్లీ) :** సవరించిన కొవిడ్-19 డిశ్చార్జి విధానంతో వైరస్ వ్యాప్తిపై ఆందోళన అవసరం లేదని కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్షించకుండా ఇంటికి పంపించిన వారి వల్ల ఇతరులకు వైరస్ సంక్రమిస్తుందని చెప్పేందుకు ఆధారాలేమీ లేవని వెల్లడించింది. పైగా డిశ్చార్జి చేసిన వారు ఏడు రోజులు ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటారని తెలిపింది.

స్వల్ప, అతి స్వల్ప, ముందస్తు లక్షణాలున్న వారిని ఆస్పత్రిలో చేర్చి తరచూ శరీర ఉష్ణోగ్రతలు, నాడీ పరిశీలించాలి. పది రోజుల తర్వాత జ్వరం రాకుంటే ఆర్‌టీ-పీసీఆర్ టెస్టు చేయకుండానే ఇంటికి పంపొచ్చని ప్రభుత్వం మే9న కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మోతాదు, తీవ్ర లక్షణాలున్న వారు విడుదలయ్యాక ఏడు రోజులు ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉండాలని పేర్కొంది.

పరీక్షల ఆధారంగా కాకుండా లక్షణాల ఆధారంగా డిశ్చార్జి చేస్తే వారి ద్వారా ఇతరులకు వైరస్ సోకదా అని చాలామందిలో సందేహాలు తలెత్తాయి. కాగా అనేక దేశాలను పరిశీలించాలకే విధానం మార్చామని కేంద్రం తెలిపింది. 'ఆర్‌టీ-పీసీఆర్ టెస్టుల్లో తొలిసారి




పాజిటివ్ వచ్చాక పది రోజుల వ్యవధిలో నెగెటివ్ వస్తోందని ఐసీఎంఆర్ సమీక్షలో తేలింది' అని పేర్కొంది. ఈ మధ్య జరిగిన అధ్యయనాల్లోనూ ముందస్తు లక్షణాలున్న వారిలో ఏడు రోజుల్లో వైరస్ తగ్గిపోతున్నట్టు కనిపించడం గమనార్హం.

డిశ్చార్జైన వారిలో ఇతర వ్యాధులు ఉంటే ఐసోలేషన్ కాలంలో కఠిన నిబంధనలు పాటించాలని ప్రభుత్వం తెలిపింది. మూడు పొరల మాస్క్ ఉపయోగించాలంది. నిరంతరం ఉష్ణోగ్రతలను పరిశీలించుకోవాలని, గదిలోంచి బయటకు రావొద్దని వెల్లడించింది. రోగ నిరోధక పెంచుకొనేందుకు ప్రయత్నించాలని సూచించింది. ఐసోలేషన్ ముగిశాకా పరీక్షలు అవసరం లేదని వెల్లడించింది.

## అక్కడ పండిన కూరగాయలు వాడొద్దు

### సీఎస్ఐఆర్- ఎన్ఈఈఆర్ఐ నిపుణుల బృందం నివేదిక

**(విన్యూస్, విశాఖపట్నం) :** విశాఖ ఎల్‌జీ పాలిమర్స్ ఘటనలో స్టైరీన్ ప్రభావానికి గురైన వ్యక్తులు ఏడాది పాటు వైద్య పరీక్షలు చేయించుకోవాలని క్షేత్రస్థాయిలో పర్యటించిన నిపుణుల బృందం తన సిఫార్సుల్లో పేర్కొంది. సమీప ప్రాంతంలో పండిన కూరగాయలు, పండ్లను కూడా వినియోగించొద్దని ప్రజలకు సూచించింది. ప్రమాద ఘటనపై క్షేత్రస్థాయిలో పర్యటించిన సీఎస్ఐఆర్- ఎన్ఈఈఆర్ఐ నిపుణుల బృందం ఓ నివేదిక రూపొందించింది. సంబంధిత నివేదికను కేంద్రానికి పంపించింది.



క్షేత్రస్థాయిలో పర్యటించిన ఈ బృందం పరిశ్రమ సమీపంలోని రహదారులు, ఇళ్లలో స్టైరీన్ అవశేషాలు గుర్తించింది. ఒక నివాసంలో అత్యధికంగా 1.7 పీపీఎం స్టైరీన్‌ను గుర్తించినట్లు తన నివేదికలో ఈ బృందం ప్రస్తావించింది.

నివాసాలు పూర్తిగా శుభ్రపరిచాకే తిరిగి వెళ్లాలని నిపుణుల బృందం సూచించింది. 5 గ్రామాలు, 3 కిలోమీటర్ల పరిధిలో పండిన కూరగాయలు, పండ్లను వినియోగించరాదంది. ఇదే పరిధిలో గ్రాసాన్ని కూడా పశువులకు అందించవద్దని నిపుణుల బృందం సూచించింది. విషవాయువు ప్రభావం పడిన మొక్కలను జీవీఎంసీ ద్వారా తొలగించాలంది. తదుపరి నివేదిక వచ్చే వరకు స్థానిక పాల ఉత్పత్తులను వినియోగించరాదని సిఫార్సు చేసింది. తాగు, వంట కోసం బహిరంగ జల వనరులు వాడొద్దని, ప్రభావిత ప్రాంతాలను సోడియం హైడ్రోక్లోరైడ్ ద్రావణంతో శుభ్రపరచాలని సూచించింది. ప్రభావిత ప్రాంతాల్లో వాహనాలను సైతం శుభ్రపరిచాకే వాడాలని తన సిఫార్సుల్లో పేర్కొంది.

## జులైలో ఏపీలో పదో తరగతి పరీక్షలు: మంత్రి సురేష్

**(విన్యూస్, అమరావతి) :** అమరావతి: కరోనాతో విధించిన లాక్‌డౌన్ కారణంగా ఏపీలో పదో తరగతి పరీక్షలు వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షలను జులైలో నిర్వహించనున్నట్టు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. జులైలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రూపొందిస్తున్నామనీ.. త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టంచేశారు.



## రేపట్నుంచే రైళ్ల కూత.. బుకింగ్‌లో మార్పులివీ!

**(ఢిల్లీ):** కరోనాతో విధించిన లాక్‌డౌన్ కారణంగా ఇన్నాళ్లూ ప్రజారవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రేపట్నుంచి 15 ప్రత్యేక రైళ్లు నడపాలన్న కేంద్రం ఆదేశం మేరకు రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వసూలు చేస్తున్న ఛార్జీలనే.. ఇప్పుడు నడిపే ప్రత్యేక రైళ్లకు కూడా వసూలు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జోనల్ మేనేజర్లకు, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు రైల్వే బోర్డు ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసింది. అన్ని స్టేషన్లలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని స్థానికంగా ప్రచారం చేయాలని ఆదేశాల్లో పేర్కొంది.

రైల్వే బోర్డు నిర్ణయాలివీ...

- ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్ బుకింగ్ సౌకర్యం
- ప్రత్యేక రైళ్లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఏసీ బోగీలు మాత్రమే ఉంటాయి
- ఐఆర్‌సీటీసీ ఏజెంట్ల ద్వారా టికెట్ల బుకింగ్‌కు అనుమతులు ఉండవు




- ఏడు రోజుల ముందుస్తు రిజర్వేషన్‌కు మాత్రమే అనుమతి ఉంటుంది
- కేవలం ఖరారైన టికెట్లు మాత్రమే జారీ చేస్తారు
- వెయిటింగ్ లిస్ట్, ఆర్ఏసీ, తత్కాల్, కరెంట్ బుకింగ్ టికెట్లు జారీ చేయరు
- ఆన్‌లైన్లో మాత్రమే టికెట్లను క్యాన్సిల్ చేసుకునే అవకాశం
- టికెట్‌ను 24గంటల ముందుగా రద్దు చేసుకోవాలి. 50% రుసుము మాత్రమే తిరిగి చెల్లిస్తారు.
- ఫుడ్ ఆన్ పేమెంట్ ప్రాతిపదికన మాత్రమే ఐఆర్‌సీటీసీ ఆహారం సరఫరా చేస్తుంది. అది కూడా డ్రై, రెడీ టు ఈట్ వంటి పదార్థాలను వాటర్ బాటిల్‌ను మాత్రమే ఇస్తారు. ఎవరి ఆహారాన్ని వాళ్లే తెచ్చుకోవడం దీని వెనుక ఉద్దేశం.
- టికెట్ బుకింగ్ సమయంలోనే ఐఆర్‌సీటీసీలో ఆహారం బుక్ చేసుకునే సదుపాయం.
- గతంలో రాజధాని రైళ్లలో కల్పించిన దుప్పట్లు, టవల్స్ సరఫరాను ఈ ప్రత్యేక రైళ్లలో ఇవ్వడం లేదు.

## ఏపీలో మద్యం విక్రయాలపై పిటిషన్

**(విన్యూస్, అమరావతి) :** కరోనా నేపథ్యంలో మద్యం విక్రయాలు జరపడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మాతృభూమి ఫౌండేషన్‌తో పాటు మరొకరు వేసిన పిటిషన్లపై హైకోర్టు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిపింది. కరోనా వ్యాప్తి సమయంలో మద్యం దుకాణాలకు అనుమతివ్వడం సరైన చర్య కాదని పిటిషనర్ తరఫు న్యాయవాది బీఎస్ఎన్వీ ప్రసాద్ బాబు వాదించారు. మద్యం షాపుల వద్ద వినియోగదారులు భౌతికదూరం పాటించేలా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. మద్యం తాగడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గే అవకాశం ఉందన్నారు.

ఈ నేపథ్యంలో మద్యం విక్రయాలు చేయడం వల్ల కరోనా వ్యాప్తి జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని న్యాయస్థానానికి తెలిపారు. ప్రభుత్వం మద్య నిషేధం అమలు చేస్తామని చెబుతోందని, ఇప్పుడు ఆ అవకాశం వచ్చింది కాబట్టి నిషేధం అమలు చేయాలని కోరారు.



అంతేకాకుండా ప్రస్తుతం మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్న వివిధ రకాల చీప్ లిక్కర్‌ను పరీక్షలకు పంపాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు.

దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం సంపూర్ణ మద్య నిషేధానికి కట్టుబడి ఉందని తెలిపారు. దశలవారీగా దాన్ని అమలు చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు ప్రకటించిందన్నారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం బుధవారంలోపు కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్‌పై ఏమైనా అభ్యంతరాలుంటే గురువారం పిటిషనర్ తరఫు న్యాయవాది రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

# పెట్టుబడులు ప్రవహించేనా?

కరోనా వైరస్ గురించి ప్రపంచాన్ని చైనా ముందస్తుగా హెచ్చరించకపోవడంవల్లే కొవిడ్ మహమ్మారి మానవాళికి పీడలా దాపురించిందని అమెరికా ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా తమ దేశంలోకి వచ్చే చైనా ఎగుమతులపై అదనపు సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. కొన్నేళ్ల నుంచి అమెరికా, చైనాల మధ్య ముదురుతున్న వాణిజ్య యుద్ధానికి ముగింపు పలకడానికి ఈ ఏడాది జనవరిలో రెండు దేశాలు కుదుర్చుకున్న మొదటి దశ సయోధ్య ఒప్పందమిక నీరు కారిపోయినట్లే. ఆ ఒప్పందం ప్రకారం చైనా రానున్న రెండేళ్లలో అమెరికా నుంచి అదనంగా 20,000 కోట్ల డాలర్ల వస్తుసేవలను కొనాల్సి ఉంది. దీనికి బదులుగా చైనా ఎగుమతులపై ట్రంప్ ఇటీవల ప్రతిపాదించిన అదనపు సుంకాలను ఉపసంహరించాల్సి ఉంది. తీరా ఇప్పుడు చైనా ఎగుమతులపై అదనపు సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి మొదటికి వచ్చి మళ్లీ వాణిజ్య యుద్ధం రాజుకునేట్లుంది.

ప్రపంచం తీవ్ర ఆర్థిక మాంద్యంలోకి జారిపోతున్న సమయంలో అమెరికా-చైనా వాణిజ్య వైరం విపరిణామాలకు దారితీస్తుంది. ఈ భయంతోనే భారత్‌లో, ఇతర ప్రపంచ దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నాయి. మే 4వ తేదీన సెన్సెక్స్, నిఫ్టీలు ఆరు శాతం నష్టాలను చవిచూశాయి. భారత స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నా అమెరికా-చైనా వాణిజ్య వైరం భారతదేశానికి ప్రయోజనకరంగా మారగలదు. చౌక కార్మిక శక్తి, వ్యాపారాలు, పరిశ్రమలకు అనువైన విధానాలు, డాలర్ కన్నా యువాన్ విలువ తక్కువగా ఉండేట్లు చూసుకోవడం ద్వారా చైనా తన ఎగుమతులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోగలిగింది. చైనా తన కరెన్సీ విలువను వక్రమార్గాల్లో తక్కువ స్థాయిలో ఉండేట్లు చూసుకొంటోందని ట్రంప్ ఆరోపించడానికి కారణమిదే. భారతదేశం తన కరెన్సీ విలువను పనిగట్టుకుని తగ్గు స్థాయిలో పట్టినిలపడంలేదు. అలా చేస్తే ఇప్పటికే విదేశాలతో ఉన్న వాణిజ్య లోటు అలవికానంతగా పెరిగిపోతుంది. తక్కువ వేతనాలకు మేలైన కార్మికులను అందించడం, వ్యాపారానుకూల విధానాలను రూపొందించి అమలు చేయడం భారత్‌కు చేతిలోని పనే. విద్యుత్, రహదారులు, రేవులు తదితర మౌలిక వసతుల్లో లోపాలను సరిదిద్ది, నైపుణ్య శిక్షణతో మన కార్మికులను ప్రపంచస్థాయిలో నిలిచేలా తీర్చిదిద్దడం వంటివి తక్షణం చేపట్టాలి. మన దేశ జనాభాలో అత్యధిక శాతం ఆక్రమిస్తున్న యువజనానికి అధునాతన నైపుణ్యాలను అలవరచి 21వ శతాబ్దిలో తిరుగులేని శ్రామిక సైన్యంగా తయారుచేయాలి. అంటే మన మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధికి విస్తారంగా పెట్టుబడులు పెట్టాలి. నైపుణ్యాభివృద్ధి సాధించాలి. సులభతర వాణిజ్య సూచీలో మరెన్నో మెట్లు పైకి ఎక్కాలి.

ఈ సందర్భంగా మనం విస్మరించకూడని వాస్తవం ఒకటుంది. చైనాలోనూ కార్మిక వ్యయం పెరుగుతున్నందువల్ల తన పరిశ్రమలు కొన్నింటిని చౌకగా కార్మిక శక్తి లభించే దేశాలకు తరలిస్తోంది. మరోవైపు తన అధునాతన వస్తుసేవలకు కొత్త మార్కెట్లనూ అన్వేషిస్తోంది. ఇతర దేశాలతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణి అవసరమని చైనాకు తెలుసు. తన వస్తుసేవలకు భారతదేశం సువిశాల మార్కెట్‌ను అందించగలుగుతుంది కాబట్టి, ఇక్కడ తన పెట్టుబడులు పెంచాలని చైనా చూస్తోంది. భారత్‌లో కొత్త పరిశ్రమలనూ నెలకొల్పుతోంది. భారతదేశానికి చైనా అతిపెద్ద మార్కెట్ కానుంది. 2019లో భారత్, చైనాల మధ్య 9,268 కోట్ల డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. 2018లోకన్నా 300 కోట్ల డాలర్ల తక్కువ వ్యాపారమే జరిగినా, ఇది ముమ్ముందు మరింత పెరిగే అవకాశాలు దండిగా ఉన్నాయి. భారత్ ఇంతకాలం ప్రధానంగా ముడిసరకులను, వ్యవసాయోత్పత్తులనే చైనాకు ఎగుమతి చేస్తున్నా- ఇకపైన టెలికమ్యూనికేషన్, సాఫ్ట్‌వేర్ సేవలు, వస్తువులనూ ఎగుమతి చేయవచ్చు. అలా చేస్తే చైనాతో మనకున్న 5,677 కోట్ల డాలర్ల పైచిలుకు వాణిజ్య లోటును బాగా తగ్గించుకోవచ్చు. చైనా ఎగుమతులపై భారీగా సుంకం వేస్తానని అమెరికా ప్రకటిస్తున్న నేపథ్యంలో- బహుళజాతి సంస్థలు చైనా నుంచి ఉత్పత్తి కార్యకలాపాలను ఇతర దేశాలకు తరలించి, అక్కడి నుంచి అమెరికాకు ఎగుమతులు చేపట్టే అవకాశం ఉంది. అంటే అంతర్జాతీయ సరఫరా గొలుసుల్లో కొన్ని చైనా నుంచి తరలిపోతాయన్నమాట. చైనా కూడా కొన్ని ప్లాంట్లను ఇలా తరలించే అవకాశముంది. ఈ పరిశ్రమల వలస ప్రవాహంలో గణనీయ భాగాన్ని భారత్ వైపు మళ్లిస్తే కొత్త పరిశ్రమలు చాలా వస్తాయి. స్థానికులకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి. ఆ పరిశ్రమల వస్తువులు విదేశాలకు ఎగుమతి అవుతాయి. ఇవన్నీ సాకారం కావాలంటే భారత్ వేగంగా వ్యవస్థాగత సంస్కరణలు చేపట్టాలి. అలా చేసినప్పుడు మాత్రమే అమెరికా- చైనా వాణిజ్య యుద్ధం నుంచి భారత్ ప్రయోజనం పొందగలుగుతుంది.

చైనాకు అమెరికా వాణిజ్యపరంగా దూరమవుతున్న కొద్దీ భారత్‌కు దగ్గరయ్యే అవకాశాలు హెచ్చుతాయి. చైనా నుంచి అమెరికా ఇప్పటివరకు కొనుగోలు చేస్తున్న వస్తుసేవల్లో గణనీయ భాగాన్ని భారతదేశం అందించగలుగుతుంది. ప్రస్తుతం భారత్, అమెరికాల మధ్య ఏటా 12,000 కోట్ల డాలర్ల వ్యాపారం జరుగుతుండగా, అది ముమ్ముందు ఇంకా పెరిగే అవకాశాలు పుష్కలం. ఉదాహరణకు కొవిడ్ వ్యాధిని ఎదుర్కోవడానికి హైడ్రాక్సీ క్లోరోక్విన్, పారాసెటమాల్ మందులకు గిరాకీ ఒక్కసారిగా పెరిగిపోయిన సంగతి తెలిసిందే. వీటితోపాటు ఇంకా అనేక మందుల తయారీకి కావలసిన ముడిసరకైన యాక్టివ్ ఫార్మస్యూటికల్ ఇన్‌గ్రెడియంట్స్ (ఏపీఐ)లో 55 శాతం చైనాలోనే ఉత్పత్తి అవుతున్నాయి. కానీ చైనా ఏపీఐలు, వాటితో తయారయ్యే మందుల నాణ్యతపైన ప్రపంచదేశాలకు అనుమానాలున్నాయి. నాణ్యమైన ఏపీఐలను తయారుచేసే సామర్థ్యం భారతదేశానికి ఉంది. ఈ సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాలి. పన్ను రాయితీలు, ఇతర ఆర్థిక ప్రోత్సాహకాలనిచ్చి దేశమంతటా విస్తృతంగా ఏపీఐ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎలక్ట్రానిక్స్, బొమ్మలు, ఫర్నిచర్ ఎగుమతుల్లో ఇంతకాలం చైనాయే అగ్రస్థానం ఆక్రమిస్తూ ఉంది. ఈ వస్తువుల తయారీని భారత్ చేపట్టవచ్చు. ఒకప్పుడు చైనా ఎగుమతుల్లో 34 శాతం వాటాను ఫర్నిచర్, జౌళి, బొమ్మలే ఆక్రమించేవి. వీటిని తయారు చేసే కంపెనీలు ఇతర దేశాలకు తరలిపోతున్నందువల్ల ఇప్పుడు ఈ వస్తువుల వాటా 12 శాతానికి తగ్గిపోయింది.

# గిరిజనులకు, నిరాశ్రయులకు చేయూత

## ఎం.వి.రావు.ఫౌండేషన్, శంకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం,పలసరుకులు పంపిణీ.



**(విన్యూస్, కోట) :** కోట మండలం లోని కొన్ని గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులు, కూలీ పనులు లేక ఇబ్బందులు పడుతున్న వలస జీవులకు, యాచకుల కు, ఒంటరి జీవితం సాగిస్తున్న మహిళలకు సోమవారం ఆహారం,నిత్యావసర వస్తువుల తో పాటు బియ్యం ను పంపిణీ చేశారు. కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన స్వర్గీయ ముప్పవరపు వేంకటేశ్వర రావు గారి మనుమడు ఎం.వి.రవి.కిరణ్ ,ఎం.ధరణి ల 6 వ వివాహా వార్శికోత్సవం సందర్భంగా ఎం వి రావు ఫౌండేషన్ మరియు శంకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కోట మండలం లోని ఎ. ఎస్ ఆర్ పురం,కోట, జరుగుమల్లి , విద్యానగర్ ప్రాంతాలలోని నిరుపేదలకు ,గిరిజనులకు,మామిడి తోపులో కాపురాలు వుంటూ దుర్బర పరిస్థితులను ఎదుర్కొంటున్న కుటుంబాల వారిని గుర్తించి వారికి చేయూత నిచ్చి అదుకోన్నారు. కరోనా వైరస్ కారణం గా 40 రోజులుగా ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించిన నాటి నుంచి ఎం వి రావు ఫౌండేషన్ మరియు శంకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు వారి వద్ద కు స్వయం గా వెళ్లి వారికి అవసరమైన వాటిని గుర్తించి , ప్రతి రోజూ మధ్యాహ్న వేళల్లో బొజనం, ఆహారపొట్లాలు,బియ్యం, నిత్యావసర వస్తువులు,కూర గాయలు,పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు కోట మండలం లోని పలు ప్రాంతాలలో ఉన్న 250 కుటుంబాల వారికి ఈ చేయూత నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ మరియు శంకర్ ట్రస్ట్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ,ఎం.విజయ లక్ష్మి,సంస్థ నిర్వాహకులు ఎం.వి.రవి కిరణ్ ,ఎం. సాయి, బాషా.తతితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసత్యాలు నమ్మకండి : మంత్రి



**(విన్యూస్, మచిలీపట్నం) :** జిల్లాలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఇళ్ల స్థలాల లేఅవుట్ తయారు చేయడం, ప్లాట్లు విభజన , అర్హుల జాబితా ప్రచురణ పూర్తయిందని అయితే , ఈ దశలో కొందరు మరోమారు ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకోమని అవాస్త సమాచారం సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారని అటువంటి పుకార్లు నమ్మవద్దని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) స్పష్టం చేశారు. సోమవారం ఆయన తన కార్యాలయం వద్దకు వచ్చిన పలువురు ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో కొందరు మరోమారు ఇళ్లస్థలాల కోసం దరఖాస్తు చేసుకోమని, ప్రభుత్వం మరో విడత ఇళ్ళ స్థలాలు ఇవ్వనుందనే విషయం వార్త రూపంలో పలు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న విషయాన్ని మంత్రి పేర్ని నాని దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ, ఇటీవల జిల్లా కలెక్టర్లతో సమావేశమైన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పలు సూచనలు ఇచ్చేరని, ఇళ్లస్థలాల పొందేందుకు అర్హులైన లబ్ధిదారుల జాబితా ఆయా గ్రామాలలో నోటీసు బోర్డులలో అతికించాలని, ఆ లిస్ట్ లో గతంలోనే ఇల్లు ఉన్నట్లు పేరు కనుక ఉంటే, వారిని ఎంపిక చేసిన వారిపై శాతం కఠినమైన చర్యలు ఉంటాయని, పేదవాని పేరు చేర్చకుండా జాబితా సిద్దమైన వారికీ అన్యాయం చేసిన ఎవరైనా రాజకీయా నాయకుల జోక్యం ఉన్నా ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి అన్నారని ఈ విషయాన్ని కొందరు వక్రీకరించి ప్రభుత్వం మరోమారు ఇళ్లస్థలాలు మంజూరు చేస్తున్నారని కనుక దరఖాస్తు చేసుకోవాలన అసత్యాలు చేస్తున్నారని అటువంటివి నమ్మరాదని మంత్రి పేర్కొన్నారు. కోవిడ్ - 19 దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అమలవుతున్న లాక్ డౌన్ సమయంలో మీటర్ రీడింగ్ తీయడం జరగలేదని అయితే కొందరు విద్యుత్ శాఖాధికారులు ' పని లేదు - వేతనం రాదు ' అనే వాదాన్ని తీసుకువచ్చారని ఆర్థికపరంగా ఎంతో దుర్భరమైన జీవనం సాగిస్తున్న తమకు న్యాయం చేయాలంటూ వైస్సార్ ఎలక్ట్రికల్ మీటర్ల రీడర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు డి. వెంకటేశ్వరరావు , సాయల మురళీ , ప్రభుకుమార్ , మాఓలాలి మంత్రి ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెన్షనర్లు , కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ కార్మికులకు 90 శాతం వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారని అదే విధానం తమకు వర్తింపచేయాలని మంత్రి పేర్ని నానిను వారు అభ్యర్ధించారు. ప్రతిస్పందించిన ఆయన బుధవారం విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి మీ సమస్యను తీసుకెళతానని మీకు న్యాయం జరిగేలా చూస్తానని వారికి భరోసా ఇచ్చారు.

# మే 17 తర్వాత రోడ్డెక్కనున్న ఏపీఎస్ఆర్టీసీ

## ఛార్జీలపై భరోసా




**(విన్యూస్, మచిలీపట్నం) :** ఏపీలో ఏపీఎస్ఆర్టీసీ చార్జీలు పెంచడం లేదని మంత్రి పేర్ని నాని తెలిపారు. ఏపీలో లాక్ డౌన్ తర్వాత భారీగా చార్జీలు పెంచుతారు అనేది అవాస్తవం అని మంత్రి స్పష్టంచేశారు. ఈ విషయంపై దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సూచనలు మేరకు నడుచుకుంటామని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బస్ లు తిప్పమని ఆదేశాలు ఇస్తే వెంటనే బసులు నడుపుతామని వివరించారు. కోవిడ్-19 లాక్ డౌన్ నిబంధనలతో గత 50 రోజులుగా ఒక్క బస్సు కూడా రోడ్డెక్కలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ బస్సుల సర్వీసులు సైతం ప్రభుత్వాలు నిలిపివేశాయి. అయితే తాజాగా కేంద్రం లాక్ డౌన్ విషయంలో కొన్ని సడలింపులు, మినహాయింపులు ఇవ్వడంతో ఏపీలో రోడ్డెక్కేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధమవుతున్నాయి. గ్రీన్, ఆరెంజ్ జోన్లలో బస్సుల నిర్వహణకు ఆర్టీసీ అధికారులు సమాయత్తమవుతున్నారు.

# వెనుకబడిన తరుగతుల సంక్షేమ శాఖ డిడి ని మర్యాదపూర్వకంగా కలిసిన శేకుబోయిన



**(విన్యూస్, మచిలీపట్నం) :** వెనకబడిన తరగతుల సంక్షేమ సంఘం డి డి గా నూతనముగా బాధ్యతలు తీసుకున్న సిహెచ్ లక్ష్మీ దుర్గకి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా మచిలీపట్నం బీసీ సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం కలిసారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి రాంబాబు, మారగాని రేణు కుమార్, ధనికొండ చిన్ని, బోయిన రమేష్, పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్




**(విన్యూస్, పెడన రూరల్) :** సహాయ ఫౌండేషన్ అద్వర్యం లో 250 మంది పేదలకు ఆహారం అందచేశారు. సోమవారం దాత విరమల్లు వెంకటేశ్వర రావు (పెదబాబు) కరోన మహమ్మారి వల్ల ఎటువంటి పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు ఆహారం దొరకడం కూడా కష్టంగా ఉంటుందని, పెడన హాస్పిటల్ లో టెస్ట్ ల నిమిత్తం బయట నుండి వచ్చిన వారికి నిత్యం సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకి అలాగే పెడన లో పలు ప్రాంతాలలో ఉన్న పేదలకు ఇంటింటికి వెళ్లి అందచేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖుద్దుస్ పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ఆర్థిక సహాయం విడుదల చేయాలి



**(విన్యూస్, మచిలీపట్నం) :** రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక సహాయం విడుదల చేయాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ కోరారు. సోమవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలోని నాయీబ్రాహ్మణులు, రజకులు, టైలర్లకు తమ తమ వృత్తుల్లో అభివృద్ధిని సాధిస్తూ, వారి జీవితాల్లో శాశ్వత మార్పు రావాలన్న ఉద్దేశ్యంతో 'జగనన్న చేదోడు పథకం' క్రింద రూ.10,000/-ల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయటానికి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో 'కరోనా (కోవిడ్-19) తీవ్రత' లాక్ డౌన్ కారణంగా సెలూన్ షాపులు (క్షవరశాలలు) తీయటానికి అనుమతి లేనందున, నాయీబ్రాహ్మణులు వారి కుటుంబ జీవనం గడవటానికి ఇబ్బందులు పడుచున్నారని, ప్రస్తుత ఈ కష్టకాలంలో వృత్తి చేసుకోవటానికి ఇబ్బంది పడుతున్న నాయీబ్రాహ్మణులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.10,000/ ఆర్థిక సహాయాన్ని అందజేస్తే, ఆపద సమయంలో వారిని ప్రభుత్వం ఆదుకున్నట్లవుతుందన్నారు.

ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి తగు పరిష్కారం చేయాలని పామర్రు శాసనసభ్యులు కైలే అనీల్ కుమాకి జంపాన శ్రీనివాస్‌గౌడ్,, శివనాగదుర్గాప్రసాద్ లు వినతిపత్రం సమర్పించారు.

# కరెంటు బిల్లులు మాఫీ చేసి పేదలను అదుకోవాలి



**(విన్యూస్, మచిలీపట్నం) :** కరెంటు బిల్లులు మాఫీ చేసి పేదలను అదుకోవాలని మచిలీపట్నం బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. టౌన్ ప్రెసిడెంట్ శేకుబోయిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏపిఎస్‌పిడిసిఎల్ డిఈ కి కరెంటు బిల్లులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం శేకుబోయిన సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ లాక్ డోన్ కారణంగా గత కొంతకాలంగా పనులు లేక దిగువ తరగతి మధ్యతరగతి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే రెండు నెలలు బిల్లు కలిపి ఒకేసారి తీసి బిల్లులు పెద్ద మొత్తములో యూనిట్లు వచ్చినందున యూనిట్స్ స్లాబ్ ప్రకారము భారీగా బిల్లులు వచ్చియి అని, కేరళ, ప్రభుత్వం బిల్లులు మొత్తం మాఫీ చేసినందున అలాగే మన ప్రభుత్వం కూడా కరెంటు బిల్లులు మాఫీ చేసి మధ్యతరగతి దిగువ తరగతి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా నాయకులు స్వచ్ఛంద సంస్థలుకు కరెంటు బిల్లు రద్దు విషయమై ముందుకు వచ్చి మధ్యతరగతి దిగువ తరగతి వారికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారగాని రేణు కుమార్, తోకల పిచ్చేశ్వరరావు, ధనికొండ చిన్ని, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కరోనా నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం



**(విన్యూస్, మచిలీపట్నం) :** కరోనా నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం ఎండీ సద్రుద్దీ ఖురేషి అన్నారు. కరోనా మహమ్మారి ని ఎదుర్కోవటం కోసం వర్డు వాలంటీర్ నుండి రాష్ట్ర కార్యదర్శి వరకు హెూమ్ గార్డు నుండీ రాష్ట్రే డీజీపీ వరకు కౌన్సిలర్ నుండీ ముఖ్యమంత్రి వరకు ఇలా అన్ని డిపార్ట్మెంట్ వాళ్లు చేస్తున్న సేవలు మరిచి పోలేనివి అని, ముందు ఆలోచనతోనే వై యస్ జగన్ సచివాలయం వ్యవస్థ ను రూపొందించటం ప్రజలకు మంచి సేవలు అందించటానికి ఎంతో దోహద పడింది అన్నారు. కరోనా వైరస్ ని ఎదుర్కొనే కోణంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుంది అనటం లో అతిశయోక్తి లేదున్నారు. ప్రభుత్వానికి అన్ని డిపార్ట్మెంట్ ల సిబ్బంది కి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం వద్దు పనికావాలి అంటూ నిరసన




**(విన్యూస్, మచిలీపట్నం) :** ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు సోమవారం సిఐటియు తూర్పు కృష్ణా అధ్యక్షులు చౌటపల్లి రవి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలో మద్యం వద్దు తిండి కావాలి అని, మద్యం వద్దు పని కావాలి అని, మద్యం షాపులను మూసేయాలి అని, కరొనాను నివారించాలన్నారు. లాక్ డౌన్ కాలంలో ఇళ్ల కే పరిమితమై ఉంటున్నా పేదలు, కార్మికులు ,అసంఘటిత రంగ కార్మికులు, రైతులు కూలీలు, కౌలు రైతులు ఉపాధి కార్మికులు,వలస కార్మికులు, వృత్తిదారులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి కుటుంబానికి 7500 రూపాయలు నగదు రూపంలో జమ చేయాలన్నారు. గోడౌన్లలో నిల్వ ఉన్న ధాన్యాన్ని ప్రతి కుటుంబానికి 35 కేజీల బియ్యం ఇవ్వాలని, కేరళ తరహాలో 17 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ప్రజలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన తెలిపారు. మచిలీపట్నం రాజుపేట, మల్కాపట్నం,మగ్గాల కాలనీ, జలాల్ పేట, పెదపట్నం తదితర ప్రాంతాల్లో ప్లే కార్డులను పట్టుకుని నిరసన తెలి ప్రభుత్వం ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు కృష్ణా అధ్యక్షులు చౌటపల్లి రవి ,ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్, వృత్తిదారుల జిల్లా కన్వీనర్ కొల్లాటి. శ్రీను, సిఐటియు పట్టణ కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం ,సీఐటీయూ రూరల్ కార్యదర్శి సిహెచ్. జయరావు ,వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తమ్ము .యువకిశోరు. ఐద్వా నాయకులు సిహెచ్. విజయలక్ష్మి ,కె .సుజాత, చాందిని దుర్గ, సిహెచ్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నుండి తరలిస్తున్న అక్రమ మద్యం స్వాధీనం

**(విన్యూస్, మచిలీపట్నం) :** తెలంగాణ నుండి కృష్ణా జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న 207 మద్యం బాటిళ్లను ప్రత్యేక పోలీసు బృందం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాకు అక్రమ మద్య రవాణాను కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు జిల్లాలో అన్ని సబ్-డివిజన్లలో కొన్ని ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపామన్నారు. ఈ



నేపథ్యంలో సోమవారం చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నవరం గ్రామం సమీపంలో ప్రత్యేక పోలీసు బృందమాటు వేశారని, తెలంగాణ నుండి కృష్ణాజిల్లాలోకి చొరబడి ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై మద్యాన్ని తరలించేందుకు ప్రయత్నించారని, స్పెషల్ బ్రాంచ్ రమణ ఆధ్వర్యంలో పోలీసు ప్రత్యేక బృందాలు అన్నవరం గ్రామం వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా అక్రమ మద్యం రవాణా చేస్తున్న 207 మద్యం బాటిళ్లు, కూచిపూడి, చిల్లకల్లు ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులను, 3 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకుని వారిపై చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగాసీతారాములు బియ్యం, నిత్యావసర సరుకులు,కూరగాయలు పంపిణీ

**(విన్యూస్, కొత్తగూడెం) :** కొత్తగూడెం నియోజకవర్గంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగాసీతారాములు లక్ష్మీ దేవిపల్లి మండలం మారుమూల గిరిజనఅటవీప్రాంతమైనగంద్రబందం,చింతకుంట కోయ గుంపులలో 29 కుంటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. నాగాసీతారాములు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో గిరిజన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, సరైన ఉపాధి లేక కుటుంబ గడవని పరిస్థితి ఉందని చెప్పారు. అలాంటి వారికి తనకు చాతనైనంత సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతలపూడి రాజశేఖర్, సోసైటి డైరెక్టర్ నాగాజయరాం,జుత్తు.శ్రీనివాస్,బొబ్బాల.రమేష్, వీరబాబు,అబీద్,అజ్జు, చంటి తదితరులు పాల్గొన్నారు

V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**LOANS**
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
----------
సంప్రదించండి 9848667347

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**LOANS**
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

## వృద్ధురాలి అంత్యక్రియలకు రూ10వేలు విరాళం

**(విన్యూస్, మాచర్ల) :** స్థానిక శ్రీ వాసవీ సేవా సంఘం ఆధ్వర్యంలో మరణించిన వృద్ధురాలికి దహన, సంస్కారాల ఖర్చులకు రూ10వేలు విరాళంగా అందజేసినట్లు సేవా సంఘం అధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. నెహ్రూనగర్ రైలు కట్ట సమీపంలో ఉంటున్న పేద ఆర్యవైశ్య వృద్ధురాలు కొండూరు లక్ష్మమ్మ(70) మరణించింది. ఈమెకు దహన,




సంస్కారాలు చేసేందుకు ఆర్థిక ఇబ్బందులున్న విషయం తెలుసుకోని, ఆమె కుమారుడు రాంబాబుకు రూ10వేలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాచమడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లాక్‌డౌన్ ప్రకటించిన నాటి నుండి తమ సంఘం దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలైన ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు తమ సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుల బొగ్గవరపు వెంకటసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వీరమళ్ళ నాగేశ్వరరావు, ఓబులుశెట్టి నాసరయ్య, గోళ్ళ వెంకట జనార్ధనరావు, తెడ్ల శంకరావు, మారం వెంకటేశ్వర్లు(కోండ), జక్కా సుబ్బారావు, బొడ్డు హనుమంతురావు, కపిలవాయి బాపనయ్య తదితరులు పాల్గోన్నారు.

## ఏఐటియుసి కార్యాలయంలో నాయకులు నిరసన

**(విన్యూస్, మచిలీపట్నం) :** ఏఐటీయూసీ జాతీయ రాష్ట్ర సమితుల పిలుపువేరకు సోమవారం దేశ మొత్తం నిరసన కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలోని ఏఐటియుసి కార్యాలయంలో నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉ




ద్దేశించి చూసి పట్టణ కార్యదర్శి లింగం పిలిప్పు మాట్లాడుతూ కష్టకాలంలో దేశ సేవలో అగ్రభాగాన నిలిచిన ప్రభుత్వ రంగాన్ని కాపాడాలి అన్నారు 48 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 65 లక్షల మంది పెన్షనర్లకు డి ఏ రద్దును వ్యతిరేకించాలని అన్నారు. లాక్ డౌన్లోడ్ ఉపాధి కోల్పోయిన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ లాక్ డౌన్ సమయములో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డ్యూటీలు చేయుచున్న మున్సిపల్, మెడికల్ పారిశుద్ధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. ఒక నెల జీతాన్ని పారితోషికంగా ఇవ్వాలని అన్నారు భవన నిర్మాణ కార్మిక నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 50 రోజులుగా జీవనోపాధిని కోల్పోయి అనేక కుటుంబాలు పస్తులు ఉంటున్నారు భవన నిర్మాణ కార్మికులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు. ఇసుక దొరకక సిమెంటు రేటు పెంచడం వల్ల సొంతం పనులు లేక పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మోదుమూడి రామారావు నియోజకవర్గ కార్యదర్శి జంపన వెంకటేశ్వరరావు, ఏ ఐ టి యు సి పట్టణ ఉపాధ్యక్షులు ఒంటి పులి లక్ష్మణరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి ఈశ్వరరావు, కర్నాటి అర్జునరావు , తురకలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించటంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం- ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

**(విన్యూస్, మాచర్ల) :** వ్యవసాయ రంగంకు ప్రత్యేక ప్యాకేజి ఏర్పాటు చేసి రైతాంగంను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక ప్యాకేజికై దీక్ష



కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కరోన వైరస్ కట్టడి కోసం లాక్‌డౌన్ ప్రకటించటంతో సరైన మార్కెట్ లేక రైతుకు గిట్టు బాటు ధరలు అందలేదన్నారు. ఇప్పటికైనా రైతు పండించిన పంటలను అమ్ముకునేందుకు నిబంధనలు సడలించాలని కోరారు. ఆకాల వర్షాల వలన పంట నష్టపోయిన రైతాంగంను ఆదుకోవాలన్నారు. రైతులు, కౌలు రైతుల రుణాలను మాఫీ చేసి రైతులకు, కౌలు రైతులకు తిరిగి రుణాలు అందజేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజిని ఏర్పాటు చేసి అమలు చేసి రైతాంగంను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కూరకుల వెంకటశివయ్య, వాసు, గోవు చినపోలయ్య, కేతావత్ రంగానాయకులు, మిద్దెపోగు బాబురావు, నర్రా రంగాస్వామి, ఎం సునీల్, భగత్‌సింగ్ తదితరులు పాల్గోన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి-ఎం.పి.డి.ఓ విజయ్‌కుమార్

**(విన్యూస్, మాచర్ల) :** మండలం పరిధిలో జాబ్ కార్డు ఉన్న వారంతా ఉపాధి హామీ పనులు చేసేలా ఫీల్డ్ అసిస్టేంట్స్ కృషి చేయాలని ఎం.పి.డి.ఓ సురేష్ విజయ్ కుమార్ ఆదేశించారు.



ఉపాధి హామీ పనులపై తన కార్యాలయంలో జరిపిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పనులకు వచ్చే వారు మాస్కులు ధరించాలని, బౌతిక దూరం పాటించాలని, శానిటైజర్లు, సబ్బులు వారి అందుతున్నాయా అంటు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో పనులు లేని వారు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపిఓ పద్మజ, టిఎ గోవింద్ నాయక్, ఎఫ్ఎ గోవింగ్‌నాయక్, సాంబనాయక్ తదితరులు పాల్గోన్నారు.

## తిరగబడిన ధాన్యం లోడు లారీ

**(విన్యూస్, మచిలీపట్నం) :** మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం నుంచి పెడన వస్తున్న ధాన్యం లోడు లారీ తిరగబడింది. ఈ నెల 9న కూడా ఒక ధాన్యం లోడు లారీ పడింది. తాజాగా సోమవారం కూడా లారీ పడిపోయింది. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. రామరాజు కెనాల్ నుంచి బుద్దాలపాలెం వెళ్లే కాలువ వద్ద మార్గం చాలా ప్రమాదకరమైనది గా ఉండటంతో ఈ ప్రమాదం జరిగింది.



అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

## నిత్యవసర సరుకులు అందచేత

**(విన్యూస్, మచిలీపట్నం) :** మచిలీపట్నం రాజుపేట కు చెందిన 13.నం.చిన్నారి క్యాన్సర్ తో బాధ పడుతున్న హేమంబికకు గతంలో అనాధ అంత్యక్రియ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందించిన విషయం విదితమే. ప్రభుత్వ



సహాయంతో మెరుగైన చికిత్స అందిస్తున్నారని, కరోనా వైరస్ తో ఏర్పడిన లాక్ డౌన్ కారణంగా ఆర్థిక ఇబ్బందిపడుతున్న హేమాంబికా కుటుంబానికి సోమవారం అనాధ అంత్యక్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం, 1000 రూపాయలు నగదు ,నిత్యావసరాలు, కూరగాయలు, పళ్ళు కుటుంబ సభ్యులకు అందజేసినట్లు అనాధ అంత్యక్రియ ఫౌండేషన్ కన్వీనర్ గడ్డం రాజు తెలిపారు. మెరుగైన చికిత్స అందిస్తున్న ప్రభుత్వానికి రాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను బ్రదర్స్, వీరబాబు, రామ్ జ్యోతి,జీవన్ పౌండేషన్ కన్వీనర్ గడ్డంరాజు, ప్రధాన సంయుక్త ,కార్యదర్శులు చింతా శ్రీనివాస్, గోవాడ సోమశేకర్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులను స్వస్థలాలకు చేరవేసిన మంత్రికి కృతజ్ఞతలు

**(విన్యూస్, మచిలీపట్నం) :** గుజరాత్ రాష్ట్రం నుండి వచ్చిన మన ముస్లిం జమాత్ సోదరులు లాక్ డౌన్ కారణంగా ఇక్కడ మన మచిలీపట్నంలో ఆగిపోయిన వారిని మన మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ అయిన షేక్ అచ్చాబా ఈ




విషయాన్నీ మన రవాణాశాఖ మంత్రి అయిన పేర్ని నానితో మాట్లాడి వారు వెంటనే పై అధికారులతో మాట్లాడి వారి యొక్క సహాయ సహకారాలతో వారి యొక్క స్వగృహ లకు 09/05/2020 ప్రత్యేక బస్ ద్వారా పంపించడం జరిగింది. సురక్షితం గా గుజరాత్ చేరుకున్న జమాత్ సోదరులు అక్కడి నుంచి ఫోన్ ద్వారా మాకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ మన ప్రియతమ నేత మన రవాణాశాఖ మంత్రి అయిన పేర్ని నానికి, ఖాజావలికి, సునీల్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ మద్యం 126 బాటిల్స్, 3మోటారు వాహనాలు సీజ్, 4గురు ఆరెస్టు

**(విన్యూస్, మాచర్ల) :** మాచర్ల ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడులలో 4గురు వ్యక్తులను ఆరెస్టు చేసి, తెలంగాణాకు చెందిన 126 మద్యం బాటిల్స్, 3 మోటారు సైకిళ్ళును సీజ్ చేసినట్లు సిఐ కోండారెడ్డి తెలిపారు. జమ్మలమడకలో మల్లెల పున్నయ్య, చింతా



శ్రీనివాసురావుల నుండి 46 బాటిల్స్, ఒక ద్విచక్ర వాహనాన్ని , పాల్వాయి గ్రామంలో తోట శ్రీనివాసురావు వద్ద 42 మద్యం బాటిల్స్, ఒక ద్విచక్ర వాహనంను , చింతా ఆనంద్ నుండి 40 మద్యం బాటిల్స్ మరోక ద్విచక్రవాహనంను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కోండారెడ్డి మాట్లాడుతూ ఎపిలో తెలంగాణా మద్యం అమ్మకాలు చేయకూడదన్నారు. చట్టాన్ని దిక్కరించి తెలంగాణా మద్యంను నిల్వచేసి అమ్మకాలు చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులలో సిబ్బంది పాల్గోన్నారు.

## పాత్రికేయులు సేవలు నిరుపమానం..

**(విన్యూస్, మర్రిపాడు) :** కరోన లాక్ డౌన్ విధించిన నాటినుండి జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి నిరుపమానమని వైభవ్ డెవలప్మెంట్ సంస్థ అధినేత సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి



అన్నారు. మండల కేంద్రమైన మర్రిపాడు లో సోమవారం మండలంలోని ప్రింట్%డ% ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు వారి సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు కూరగాయలు 25 కేజీ ల బియ్యం ప్యాకెట్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాక్ డౌన్ నేపథ్యంలో వైద్య సిబ్బంది ,పారిశుద్ధ్య సిబ్బంది, పోలీస్ శాఖ నిర్విరామంగా పని చేస్తున్నారని వారికి ధీటుగా జర్నలిస్టులు కూడా తమ కుటుంబాలను ప్రాణాలను లెక్కచేయకుండా కరోన సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్న తీరు ప్రశంసనీయమని జర్నలిస్టుల సేవలు ఎంత చెప్పినా తక్కువే అని అన్నారు జర్నలిస్టులు సేవలకు ఎంత ఇచ్చిన తక్కువేనని తమ సేవా సంస్థకు మా శక్తి కొలది వారికి ఈ చిన్న చేయూత కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులు సేవలను గుర్తించి వారికి తగు రీతిలో చేయూత ఇవ్వాలని వైభవ్ డెవలప్మెంట్ సంస్థ అధినేత సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు మర్రిపాడు మండలంలో జర్నలిస్టుల సేవలను గుర్తించి వారికి నిత్యావసరాలు కూరగాయలు అందజేయడం పట్ల మండల ప్రజానీకం సమస్య నిర్వాహకులను అభినందిస్తున్నారు.

## మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆదేశాలతో పునఃప్రారంభమైన పొగాకు వేలం కేంద్రం...

**(వినన్యాస్, మర్రిపాడు) :** మర్రిపాడు లోని మెట్టప్రాంత రైతులకు ఈ సంవత్సరం ప్రకృతి పరిక్షే పెట్టింది అన్ని ఒడుదుడుకులకు ఓర్పుతో ఎదురు చూసిన రైతులకు మంత్రి



మేకపాటి ఆదేశాలతో అధికారుల చొరవ తీసుకోని లాక్‌డౌన్ నేపథ్యంలో మూతపడిన పొగాకు కొనుగోలు కేంద్రాలు మండల పరిధిలోని డి.సి పల్లి పొగాకు బోర్డ్ లో తిరిగి సోమవారం ప్రారంభమయ్యాయి. సోమవారం వేలం కేంద్రం పరిధిలోని కొన్ని గ్రామాల నుంచి తక్కువ సంఖ్యలో బేళ్లు వేలానికి వచ్చాయని బోర్డు ఇంచార్జి నిర్వహణాధికారి రాంమ్మోహన్ సూరి తెలిపారు. రైతులు, వ్యాపారులు మాస్కులు ధరించాలని కోరారు. భౌతిక దూరం పాటించాలని సూచించారు. రైతులను పరీక్షించిన తరువాతనే వేలం కేంద్రం లోపలకు అనుమతించారు సోమవారం 130పొగాకు బేళ్లు అమ్మకానికి పెట్టారు. వాటిలో 116 కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ. 169, కనిష్ఠ ధర రూ. 95.00 సరాసరి ధర రూ. 135.05 దక్కింది కార్యక్రమానికి

ముఖ్య అతిథులుగా.మండల తహశీల్దార్ డివి సుధాకర్.స్థానిక ఎస్సై వీరనారాయణ.జిల్లా రైతు సంఘ అధ్యక్షులు మూలి వెంగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీ వాల్ పెయింట్ కంపెనీ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు వివరణ




**(విన్యూస్, పిడుగురాళ్ల) :** పిడుగురాళ్ల పట్టణంలోక్వాలిటీ వాల్ పేయింట్ కంపెనీ జనరల్ వేనేజర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ.. రాత్రి 1.25 నిమిషాలకు వాచ్ మ్యాన్ ఫోన్ చేసి కంపెనీ లో అగ్ని ప్రమాదం సంభవించింది అన్నారు.వెంటనే ఫైర్ ఇంజన్లు కు,పోలీసు యంత్రాంగంకు ఫోన్ చేయడంతో 10,20 నిమిషాలలో 3ఫైర్ ఇంజనులు పిడుగురాళ్ల,నరసరావుపేట,సత్తెనపల్లి నుండి వచ్చి 3గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగింది.5 కోట్ల వరకుఉంటుంది.బిల్డింగు,ముడిసరుకు,సామాగ్రి అగ్నికి ఆహుతి అయిపోయింది.ట్రాన్స్ ఫామ్ నుండి విద్యుత్ షాట్ కట్ అవ్వడంవల్ల ప్రమాదం సంభవించింది, మార్చి 23నుండి లాక్ డౌన్ మూలంగా కంపెనీ పని చేయడం లేదని తెలిపారు.

## లాక్ డౌన్ నేపద్యంలో కారణం లేకుండా రోడ్డు మీదకు వచ్చిన 100 బైకులను సీజ్ చేయడం జరిగింది




**(విన్యూస్, పిడుగురాళ్ల) :** పిడుగురాళ్ల రూరల్ సిఐ యం. రత్తయ్య మాట్లాడుతూ కరోనా వైరస్ లాక్ డౌన్ నేపద్యంలో చాలమంది యువకులు అవసరం లేకపోయిన బైకులు వేసుకోని భయటకు వస్తూన్నారు.ఏదో వంకపెట్టు కోని మెడికల్,వాటర్ క్యానువెంట పెట్టుకొని వస్తూవున్నారు. నిత్యావసారల కోసం తప్ప అనవసరంగా బయటకు రాకూడదు, కారణం లేకుండా వచ్చిన 100 బైకులను సీజ్ చేయటం జరిగింది.అనవసరం గా బయటటురావద్దు,మాస్కులు లేకుండా అసలు రావద్దు,తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.కరోనా వైరస్ నివారించాలంటే స్వీయ నియంత్రణ ముఖ్యం అన్నారు.

## రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి మూడు మాస్కులు పంపిణీ



**(విన్యూస్, ఆగిరిపల్లి) :** కరోనావైరస్ నియంత్రణలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్టంలోని ప్రతి వ్యక్తికి మూడు మాస్కూల చొప్పున ఉచ్చితం గా ఇందజేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా అగిరిపల్లి మండలం నకు ఆప్కోసంస్థ నుంచి6,750 మీటర్ క్లాత్ రావడం జరిగింది . వచ్చిన ఈ క్లాత్ ని ఆగిరిపల్లి మండలం లోని స్వయం సహాయక సంఘాల సబ్యులతో కుట్టించి, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక వృద్ధిని చేకూర్చే నిమిత్తం మాస్క్ లను మహిళలతో కుట్టించడం జరిగినది . మహిళలు కుట్టిన ఈ మాస్క్ లను అగిరిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ భార్గవి గారికి మాస్కూలను ఈరోజు 11,200 మాస్కూల్ ఏపియమ్ %దీశీశ్రీఖ్రస్త్రుఅఱ% రామకృష్ణ గారు అందజేయడం జరిగింది.ఈ మాస్కలను వెలుగు ఆఫీస్ నుంచి ఎంపిడిఓ గారు తీసుకుని గ్రామాల వారీగా వాలంటీర్ల ద్వారా ప్రతి వ్యక్తికి మూడు మాస్కూలను అందించడం జరుగుతుందని ఆగిరిపల్లి APM Bolagani Ramakrishna గారు తెలియజేశారు.

## కరోన నివారణ కోసం సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి : వైయస్ మనోహర్‌రెడ్డి



**(విన్యూస్, పులివెందుల) :** కరోన నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

కోవిడ్ –19 వ్యాధి నిర్మూలన ధ్యేయంగా పులివెందుల మునిసిపాలిటి లోని పుర వీధులన్నీ ఒకే రోజు లో సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేసే కార్యక్రమాన్ని వైఎస్ మనోహర్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి వరప్రసాద్, మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి ,కోడి రమణ, నిమ్మకాయల రవి,సి కె వెంకట్ నాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,దాసరి చంద్రమౌళి,రవిశంకర్, కౌన్సిలర్ అభ్యర్థులు కిషోర్,కొండల్ రావు, సిద్ధయ్య,రాజశేఖర్ రెడ్డి, హమూద్ భాష,మస్తాన్,ఖాదర్,రవి మరియు మునిసిపల్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లడిల్లిపోతున్న చిరువ్యాపారులు

### చేయి చాచి అడగలేరు-ఊరుకుంటే గడవదు

**(విన్యూస్, మాచర్ల) :** :కరోనా వైరస్ ప్రభావం వలన విధించిన లాక్‌డౌన్‌లో రోజు వారి కూలీలతో పాటు తీవ్రంగా నష్టపోతున్న మరో వర్గం చిరువ్యాపారులు. రహదారుల వెంట బడ్డీ కోట్లు, ఛాయి దుకాణాలు, తినుబండరాలు, రకరకాల వ్యాపారాలు చేసే చిరువ్యాపారులు లాక్‌డౌన్ దెబ్బకు కుదులైనారు. ఆర్థిక బాదలను తట్టుకోలేక, ఎదోరకంగా చాటు మాటుగా ప్రయత్నాలు చేస్తుంటే, ప్రజారోగ్యంను దృష్టిలో ఉంచుకుని అధికారులు చేస్తున్న హడవీడికి అవి కూడ నడపలేకపోతున్నారు. సందు,గోందులలో చిన్న హోటల్స్ నడుపుతున్న వారు లాక్‌డౌన్‌తో మూత వేసుకోవాల్సి వస్తుంది. చిరువ్యాపారుల ఆదాయాలు అంత, అంత మాత్రంగానే ఉంటాయి. రోజు వారి తయారు చేసే సరుకులను అమ్ముకుని కూలీ మందం సంపాదించుకుని తమ కుటుంభాలను పోషించుకుంటు గౌరవంగా బ్రతికే వారు మరోకరిని చేయి చాచి అడగలేని పరిస్థితి, ఊరుకుంటే గడవలేని పరిస్థితి. లాక్‌డౌన్ కోనసాగింపు 1 కి 3 పర్యాయాలు జరగటంతో వారి పరిస్థితులు దీనాతీదీనంగా తయారు ఆవుతున్నాయి. ఇంట్లోనే చిన్న హోటల్ నడుపుకునే చిరువ్యాపారి గత 45 రోజులుగా మూత పడటంతో తెలిసిన వారి వద్దకు ఎద్దైనా ఆర్డర్స్ ఉంటే చేప్పండి, చేసి పంపిస్తాము అంటు భార్య ఒక వైపు భర్త ఒక వైపు వెళ్ళి అడుగుతుంటే చూచిన వారికి కడుపు తర్కుపోకమానదు. సీజనల్ వ్యాపారాలు చేసే వారు, సీజన్‌లో వచ్చే తాటిముంజలను అమ్ముకోని, పోలం లేని సమయంలో దానిపై బ్రతికే రెక్కడాతేగాని డోక్కాడని పేద ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. టీ స్టాల్స్ నడిపేవారు, అక్కడ పని చేసే వర్కర్స్ బాధలు చేప్పటానికి అలివికాకుండా ఉన్నాయి. ప్రభుత్వం వారి బాధలను గమనించి వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి కోంత అయిన ఆర్థిక సహాయం అందించకపోతే వారి కుటుంబ పరిస్థితులు తల్లక్రిందులై ప్రమాదం పోంచి వుంది. ఇవే కాక ఆరోగ్యం సరిగా లేని పెద్దలుండి, వారికి నెల,నెల వైద్య ఖర్చులకు వేలకువేలు ఖర్చు చేస్తు చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారు చాల మంది ఉన్నారు. అటువంటి కుటుంభాలలో గడ్డు పరిస్థితులు నడుస్తున్నాయి. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## పిడుగురాళ్ల తహసిల్దార్ వివరణ

**(విన్యూస్, పిడుగురాళ్ల) :** పిడుగురాళ్ల పట్టణం లో రాత్రి 1.30గంటలకు ప్రమాదవశాత్తూ క్వాలిటీ వాల్ పెయింట్ ప్రవేటు



లిమిటెడ్ కంపెనీ లో అగ్ని ప్రమాదం సంభవించింది.ఆస్తి నష్టం జరిగింది.ప్రాణ నష్టం జరగ లేదు. ప్రమాదం గురించి దర్యాప్తు జరుగుతుందని తహశీల్దార్ బాస్కరరావు తెలిపారు.

## రామచంద్రాయ పల్లె గ్రామంలో సోలార్ బాధితులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేసిన సుధాకర్

**(విన్యూస్, మైలవరం) :** మైలవరం మండలం లోని రామచంద్రాయ పల్లె గ్రామంలో సోలార్ ప్రాజెక్ట్ కు భూములు ఇచ్చిన రైతులకు 4 మందికి గాను 4 చెక్కులను ఒక్కొక్కరికి 13 లక్షల చొప్పున మొత్తం 54లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రామచంద్రాయ పల్లె గ్రామంలో వైసీపీ నాయకుడు సుధాకర్



గారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సోలార్ బాధితులకు సీఎం జగన్ మోహన్ రెడ్డి 54 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది.పేద ప్రజలకు సీఎం సోలార్ బాధితులకు చొరవ చూపడం జరిగింది.యువ నాయకుడు సుధాకర్ రెడ్డి,ఓబులేసు,శివ, కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి పంపు హౌస్ సందర్శించిన పట్టణ వైసీపీ కన్వీనర్- బండారు మల్లి

**(విన్యూస్, పెడన) :** వేసవి కాలం సందర్భంగా ప్రజలకు తాగునీటి కి సంబంధించిన ఎటువంటి ఇబ్బంది పడకూడదని స్థానిక ఎమ్మెల్యే జోగి రమేష్ ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న త్రాగు నీటి పంపు హౌస్ పనితీరును పరిశీలించామని వైసిపి పట్టణ కన్వీనర్ బండారు మల్లి అన్నారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ



పంపు హౌస్ లో త్రాగునీరు ప్యూరిఫై మరియు మోటార్ల ద్వారా నీటి సరఫరాను పరిశీలించడం జరిగింది అన్నారు అంతేగాక త్రాగునీటి సరఫరా పై ఎటువంటి అంతరాయం కలగకూడదు అని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి నాయకులు వీణం రాము తదితరులు ఉన్నారు

## వేంపల్లె చేరిన ఉచిత పాఠ్యపుస్తకాలు - విద్యాశాఖాధికారి బండి వీరారెడ్డి

**(విన్యూస్, పులివెందుల) :** పులివెందుల నియోజకవర్గంలో వేంపల్లె మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు 2020 – 2021 విద్యాసంవత్సరానికి అవసరమైన ఉచిత పాఠ్యపుస్తకాలు వేంపల్లె మండల రిసోర్స్ సెంటర్



కు వచ్చాయని వేంపల్లె మండల ఇన్చార్జి విద్యాశాఖాధికారి బండి వీరారెడ్డి అన్నారు. వీటిని వెంటనే సంబంధిత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు ప్రకాష్ రెడ్డి, కళ్యాణి, సూర్య కుమారి, నాగరాణి,ఎంఐఎస్ కోఆర్డినేటర్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ అద్వర్యంలో కోతులకు ఆహారం

**(విన్యూస్, మాచర్ల) :** స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో కోతులకు ఆహారం పంపిణి చేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు గోపవరపు నాగేశ్వరరావు తెలిపారు. లాక్ డౌన్ సందర్భంగా పట్టణంలో కోవిడ్ డ్యూటి చేస్తున్న వారికి ప్రతి రోజు సాయంత్రం పూట స్నాక్స్, పానీయాలు అందిస్తున్న అసోసియేషన్ కోతులకు కూడ వారం రోజుల పాటు ఆహారం అందించేందుకు నిర్ణయం చేశారు. ఈ మేరకు అరటికాయలు, శనగపప్పు తీసుకోని ప్రత్యేక వాహనంలో శిరిగిరిపాడు టూ యర్రగోండపాలెం వెళ్ళే రహదారిలో ఉంటున్న కోతులకు ఆహారంను అందిస్తున్నారు.

## నేడు జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా సాంకేతిక సిబ్బంది కి సన్మానం



**(విన్యూస్, పిడుగురాళ్ల) :** పిడుగురాళ్ల పట్టణంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అ ఆంధ్రప్రదేశ్ విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ సేవకుడు జూలకంటి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కంటి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నేడు జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి గారి స్ఫూర్తితో వరసగా 42వ రోజు ప్రజా సేవలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలో విశిష్ట సేవలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ భగవాన్ నాయక్, మరియు ఇతర ప్రాంతాల్లో మరికొంతమంది సాంకేతిక సిబ్బంది ని వారు చేస్తున్న సేవలను కొనియాడి, నమస్కారములు తెలిపి ఘనంగా సన్మానించి వారికి లిక్విడ్ సోప్ హ్యాండ్ వాష్ బాటిల్స్, మాస్కులు,శానిటై జర్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శివ కృష్ణ రావు, మద్దాలి సుబ్బయ్య, మరియు పార్టీ, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కీడు చేసే చట్ట సవరణ కేంద్రం విరమించుకోవాలి- కట్టా హేమ సుందర్ రావు.



**(విన్యూస్, పెడన) :** కరోనా వైరస్ వల్ల లాక్‌డౌన్ నేపథ్యంలో కార్మికులు అర్థాకలితో ఉన్నారని ఈ సందర్భంలో కార్మికులు సాధించుకున్న చట్టాలను సవరించి పనిగంటలు పెంచే ఆలోచన కేంద్రం మానుకోవాలని ఏఐటియుసి నాయకులు కట్ట హేమ సుందర్ రావు అన్నారు ఈ మేరకు ఆయన తన నాయకులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో గల మహాత్మా గాంధీ కాంప్లెక్స్ వద్ద గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ లాక్ డౌన్లోడ్ పనులు కోల్పోయిన కార్మికులను కాపాడాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా కొంతమంది పెట్టుబడిదారులు బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి విదేశాలకు పారిపోయిన వారికి అనుకూలంగా వారి బకాయిలను రద్దు చేయడం చాలా బాధాకరం అన్నారు అంతేగాక చేనేత కలంకారి తాపీ వడ్రంగి గోల్డ్ కవరింగ్ తోపుడు బండి వ్యాపారస్తులు ఇంకా అనేక రంగాల కార్మికులకు తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు దీనికి తోడు కరెంటు బిల్లు పై వస్తున్న అధిక బిల్లులకు వెంటనే సమాధానం చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలసుబ్రహ్మణ్యం విఘ్నేశ్వర రావు పార్వతీశం గుత్తి కోట నాగన్న తదితరులు ఉన్నారు

## కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు పారిశ్రామిక కార్మికులకు కోడిగుడ్లు పంపిణీ



**(విన్యూస్, పులివెందుల) :** వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్న వారికి, కరోనా వైరస్ సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని , కనుక బలవర్ధకమైన పౌష్టికాహారంతో కూడిన కోడిగుడ్లను తీసుకుంటే ఇమ్యూనిటి పవర్ పెరిగి, ఎటువంటి వైరస్ సోకే అవకాశాలు ఉండవని, కనుక ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కోడిగుడ్లను తప్పక తీసుకోవాలని, పట్టణ వైకాపా ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

స్థానిక మున్సిపల్ మాస్టర్ కార్యాలయంలో, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ అభ్యర్థుల సహకారంతో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, ఎన్ఎస్ఎల్ టెక్స్ టైల్స్, గోవిందరాజస్వామి టెక్స్ టైల్స్ , కార్మికులకు ఒక్కో కుటుంబానికి 15 గుడ్ల చొప్పున పదివేల గుడ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వరప్రసాద్, బూత్ కమిటీ మేనేజర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థులు కోడి రమణ, కిషోర్, కొండలరావు,సిద్ధయ్య, సంపత్,ప్రదీప్ రెడ్డి, వికలాంగుల సంఘం రఘునాథ రెడ్డి , మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు

## దివ్యాంగుడు బాల వెంకటేష్ దాతృత్వం అందరికీ స్ఫూర్తిదాయకం: వైయస్. మనోహర్ రెడ్డి



**(విన్యూస్, పులివెందుల) :** ప్రమాదంలో వెన్నెముక దెబ్బతిని ,రెండు కాళ్లు పనిచేయని తీవ్ర వైకల్యంతో బాధపడుతూ,చక్రాల కుర్చీ ( వీల్ చైర్) కే పరిమితమైన బాల వెంకటేష్,కష్టపడి చదివి వార్డు సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీగా ఉద్యోగం సాధించి, కరోనా కష్టకాలంలో తన తోటి వికలాంగులు ఆకలితో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని, తాను చిరుద్యోగినయినప్పటికీ, వెనుకాడకుండా , తోటి సోదరుల ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చి , వారికి నిత్యావసర సరుకులు అందించడం ,మనందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయనను ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు సమాజంలోని అన్నార్తులకు సహాయ సహకారాలు అందించాలని వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

స్థానిక చిన్నన్న రూములో రోడ్డులోని మస్టర్ కార్యాలయం వద్ద ఉన్న బయమ్మతోట వార్డు సచివాలయంలో, వార్డు సంక్షేమ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బాల వెంకటేష్ 25 మంది వికలాంగుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు, వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

పూర్తిస్థాయి వికలాంగుడైన బాల వెంకటేష్ సేవాభావంతో తన తోటి దివ్యాంగులకు చేయూతనందించడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ,మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వల్లెపు వరప్రసాద్ ,బూత్ కమిటీ మేనేజర్ హాల్ గంగాధర్ రెడ్డి, కోడి రమణ, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికి రెడ్డి రఘునాథ రెడ్డి, కార్యదర్శి మల్లికార్జున, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279